

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 08, మే 2025 పేజీలు - 8


### జీ నెట్వర్క్ తెలంగాణ రియల్ హీరోస్

## అవార్డ్ గ్రహీతలను అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



*నల్గొండ జిల్లా బ్యూరో*

గత కొన్ని నెలల క్రితం అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పార్థీ గ్యాంగ్‌ను చాకచక్యంగా సమర్ధవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించిన సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధన్ గిరి, ఐటి కోర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ విక్రమ్‌లను సేవలను గుర్తించి జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తన ఛాంబర్లో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించే అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## ఉగ్రవాదం పూర్తిగా అంతం కావాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : భారత సైన్యం ప్రదర్శించిన సైనిక ప్రతీకార చర్యలకు భారతీయుడుగా నేను గర్వపడుతున్నామని చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఏ దేశంలో ఉన్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేది కాదని, ఉగ్రవాదం అంతం కావాల్సిందేనని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ మంచి దృక్పథముతో ఆలోచించాలి అన్నారు. ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయని, అప్పుడే ప్రజలు బయన్డోళనలకు గురి కాకుండా ఉంటారని, ప్రశాంతంగా జీవనం సాగిస్తు ఉంటారని ఒక ప్రకటనలో తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- రైతులు ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు - కలెక్టర్ ఇలా త్రిపాఠి**





చిట్యాల, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని లారీలలో మిల్లులకు తరలించే సమయంలో రైతులు ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నార్కట్‌పల్లి మండలం శాపల్లి గ్రామశివారులో బుధవారం ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అకాల వర్షం వల్ల ధాన్యం తడిచిపోకుండా తక్షణమే కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. ఇక్కడ లారీల సమస్య వల్ల ధాన్యం తరలించకపోవడంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షం వల్ల దాన్యం తడిచిందని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ఈ కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి లారీలు ఈ వారంలో ఎప్పుడు వచ్చాయని ? ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈనెల రెండు, ఐదో తేదీలలో లారీలు వచ్చాయని నిర్వాహకులు తెలుపగా, కాగా ఈనెల 2న, తిరిగి 5న కేంద్రం నుండి లారీలు ధాన్యాన్ని తరలించగా ఆ వివరాలు రికార్డులో పొందుపరచకపోవడంపై ఆమె వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ లారీలు వస్తున్నాయని, లారీల సంఖ్య పెంచాలని రైతులు కోరగా బుధవారం నుండి ప్రతి రోజు రెండు లారీలు కేంద్రం నుండి ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.రైతులు ప్రతి బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున లారీలో తరలించే ముందు తీసుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎవరు ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఆలా ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. తహసిల్దారు తన ఫోన్ నెంబర్ను సెంటర్ ఇన్చార్జికి ఇవ్వాలని, ఏవైనా సమస్యలు వస్తే రైతులు, నిర్వాహకులు తహసిల్దార్‌కు ఫోన్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు పంపించాలని, మొత్తం కుప్పలన్నీ ఒకేసారి పంపించాలన్న ఉద్దేశంతో ఆగకుండా, ఒక లారీలో ఎంతవరకు ధాన్యం పంపడానికి అవకాశం ఉంటే అంతవరకు పంపించాలని, తక్కిన ధాన్యాన్ని తర్వాత లారీలో పంపించాలని చెప్పారు. రికార్డులు సరిగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి పత్యానాయక్, తహసిల్దార్ వెంకటేశ్వర్ రావ్ తదితరులు ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమ వరి ధాన్యం ప్రవేశాన్ని అడ్డుకున్న జిల్లా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం

**- సంఘటన స్థలాన్ని సందర్శించి వాస్తవ అంశాలను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్**



దామరచర్ల, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి ఆంధ్రప్రదేశ్– తెలంగాణ అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వరి ధాన్యంతో కూడిన ఏపీ 39 టిఆర్ 1458 గల నెంబర్ లారీ వాహనం అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా తెలంగాణ రాష్ట్ర నల్లగొండ జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో అడ్డుకోవడం జరిగిందని దీనికి సంబంధించిన సమాచారం నల్లగొండ జిల్లా ఎస్పీకి సమాచారం అందించగా వెంటనే స్పందించి ఉన్నతాధికారి ఆదేశాల మేరకు నిలిపివేయడం జరిగిందని దానికి సంబంధించిన సమాచారంపై నల్లగొండ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్రపవార్‌తో పాటుగా స్థానిక మిర్యాలగూడ డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు సంయుక్తంగా బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించి పలు అంశాలను పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని పాలేరు వాగుపై 3.48 కోట్ల వ్యయంతో నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరగడంతోపాటు రైతులకు వ్యవసాయానికి కావలసిన సాగునీరు అందుతుందని దానితో రైతుల పంట పొలాలు మిగతా 2లో

# ఎన్‌సిసి అభ్యర్థులకు ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణ శిక్షణ పై సూచనలు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ సీసీ విద్యార్థిని విద్యార్థులకు సాధారణ రక్షణ శిక్షణ గురించి పలు సూచనలు వివరించారు ఆపద సమయంలో పౌరులు తమకు తాము ఏ విధంగా రక్షించుకోవాలి ప్రమాదం జరిగినట్లయితే గాయపడిన వాళ్ళని ఆసుపత్రులకు ఏ విధంగా తరలించాలి అనే తదితర విషయాల గురించి ఎన్ సిసి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.లక్ష్మీకాంత్ కుమార్ ఎన్ సీసీ సీటీవో కే.సురేష్ అధ్యాపకులు ఏ.మురళి, ఎల్.బిక్షం జి.రవికుమార్ పి.గోపీనాథ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తుల కన్నుల పండుగ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, హెూమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ పాలకమండలి స్వామి వార్లను కళ్యాణ వేదిక పైకి తోడుకొని రాగా వేద మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యాల చప్పుళ్ల నడుమ స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో, భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించారు .దేవాదాయ పాలకమండలి సభ్యులు స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గంజి అశోక్, ధర్మకర్తలు ఎడవల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, మల్లం హరి ప్రసాద్, కలువల లింగస్వామి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*(మొదటిపేజీ తరువాయి)*


సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. అనంతరం ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం తేవడం జరిగిందని అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు అమలు పరచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోత్ కృష్ణా నాయక్,జై భీమ్ మండల కోఆర్డినేటర్ నకిరేకంటి మధు, నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్,మద్రు ప్రసాదరావు, కొంపెల్లి మల్లారెడ్డి, వల్లమళ్ల జయాకర్, పచ్చిపాల సుమతి వెంకన్న యాదవ్,దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్ కుమార్, రామచంద్రరావు, కనకటి పల్ల వెంకన్న,కొరివి గంగయ్య, సజ్జన్ నాయక్,పగిల్ల అశోక్ రెడ్డి, శంకర్ నాయక్, దామోదర్ నాయక్, దేవరకొండ సాయి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సురభి చియాన్ శ్రక్షి పథకం

## పశుపోషకులకు లాభసాటి పథకం

## జిల్లా పశువైద్య, పశు సంవర్ధక అధికారి

## డా దాచేపల్లి శ్రీనివాసరావు



కోదాడ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అత్యంత పటిష్ట మైన ప్రణాళికతో భవిష్యత్ లో కాలంతో సంబంధం లేకుండా పాడి పోషణ ను లాభసాటిగా మార్చి పశుపోషకులకు అండగా నిలవడానికి ప్రవేశపెట్టిన "సురభి చియాన్ శ్రక్షి " పథకాన్ని బుధవారం కోదాడలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా .దాచేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో పదిలీటర్ల నుండి 15 లీటర్ల పాలిచ్చే పశువులను గుర్తించి వాటి జాతి ,వయస్సు ,ఈతలు ,రోజువారీ పాలదిగుబడి, వాటి తల్లి, తండ్రి వివరాలు, మేత అలవాట్లు యజమాని వివరాలను భారత్ పశుదాన్ అప్ లో ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేయడం జరుగుతుందని, అలా సేకరించిన అత్యుత్తమ పశువుల యాజమాన్యం సంరక్షణ పోషకులకు చేయూతకై పథక రూపకల్పనకు ప్రయత్నం జరుగుతుందని, ఈ కార్యక్రమములో భాగంగా జిల్లాలో పది లీటర్ల పైన పాలిచ్చే అన్ని పశువుల వివరాలు పోర్టల్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, పశుపోషకులు అట్టి పశువుల వివరాలు తమ పరిధిలోని పశువైద్యాధికారులను సంప్రదించి పశువుల్ని నమోదు చేయించుకోవాలని సూచించారు. కోదాడ పరిసర ప్రాంతాల్లో 18 లీటర్ల వరకు పాలిచ్చేవి ఒక్కొక్కటి రెండున్నర లక్షల విలువ గల గేదేలు పశుపోషకుల వద్ద ఉన్నాయని, వాటి పోషణలో శాస్త్రీయత పాటిస్తూ అధిక లాభాలు పొందాలంటే వీరందరికీ ఒక శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ప్రతిపాదించగా, జిల్లా అధికారి అనుమతి ఇస్తూ కావలసిన సౌకర్యాల ఏర్పాటుకి చేయూత ఇస్తామని రైతులను గుర్తించి త్వరలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయుటకు ఆదేశించారు. అదేవిధంగా 6వ విడత సామూహిక గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా రెడ్ చిల్లీ వెనుక బజారులో 30 గేదెలు, పదిహేను ఆవులతో డైరీ ఫారం నిర్వహిస్తున్న షేక్ ఉస్మాన్ ఫారాన్ని సందర్శించి గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకా వేసి పశువుల్లో అత్యంత ఆర్థిక నష్టం చేకూర్చే గాలికుంటు వ్యాధి నివారణకు 6 విడతలో చేపట్టిన టీకా కార్యక్రమాన్ని ఈ నెల 14 వ తేదీ లోగా పూర్తిచేయాలని, పశువులన్నింటికీ టీకా అందించి జిల్లాలో గాలికుంటు వ్యాధి ఆనవాళ్లు లేకుండా చెయ్యాలని సూచించారు. కార్యక్రమములో సిబ్బంది రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమ

# వరి ధాన్యం ప్రవేశాన్ని అడ్డుకున్న జిల్లా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం

*(మొదటిపేజీ తరువాయి)*

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంఎస్పి ధరతో పాటుగా అదనంగా మరో 500 రూపాయలను బోనస్‌గా చెల్లిస్తున్నందున సరిహద్దు ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు దళారులు అధిక ధరలకు తెలంగాణలో విక్రయించుకోవాలనే ఉద్దేశంతో అక్రమ పద్ధతిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఈ మార్గం గుండా ప్రవేశించి తెలంగాణ రాష్ట్రంలో ఇతర పలు ప్రాంతాల్లో స్థానిక రైతుల పేరుతో వివిధ రైస్ మిల్లులకు విక్రయిస్తున్నారని తెలియజేస్తూ గతంలో కూడా ఇదే మాదిరిగా అక్రమంగా వరి ధాన్యంతో ప్రవేశించిన మరో ఏడు లారీ వాహనాలను సీజ్ చేసి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగిందని ఇప్పుడు పట్టుబడి చేసిన వాహనంపై పూర్తి దర్యాప్తు చేసి చట్ట పరమైన తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. అలాగే ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణలోకి ప్రవేశించే సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద ఆన్లైన్ సీసీ కెమెరాల ద్వారా నిత్యం జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ యంత్రాంగం క్షుణ్ణంగా పర్యవేక్షణ ఉంటుందని తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుండి అక్రమ వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా తీసుకున్న నిర్ణయానికి నల్లగొండ జిల్లా పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేయడం జరిగింది.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కుర్మేడు స్టేజి వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ రంగా శ్రీను నాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, ప్రశాంత పురి తండా మాజీ సర్పంచ్ కేతావత్. జగన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ ఇస్లావత్ పరమేష్, కొర్ర రమేష్ నాయక్(కేసీఆర్), అనంతుల. నర్సింహా, సిమర్ల శ్రీను యాదవ్, ఆంగోతు రవి, వాంకుడావత్ బిచ్చు నాయక్, సేవ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో దొంగలు హల్చల్

## మిట్ట మధ్యాహ్నం ఇద్దరు ఇంట్లో దొంగతనాలు

## దర్యాప్తు చేస్తున్న పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం మిట్ట మధ్యాహ్నం ఇద్దరి ఇంట్లో దొంగతనం జరిగింది. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుక్కడాల వెంకన్న ఇంట్లో లేని సమయంలో మధ్యాహ్నము దొంగలు పడ్డారు. నాలుగున్నర తులాల బంగారం, కొంత నగదును తీసుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. అదేవిధంగా చింతపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి నిరంజన్ ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్లు కుక్కడాల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. కుక్కడాల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ మంచినీరు పంపిణీ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండలంలోని పులగంబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని జగన్నాథతండాలో ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు స్థానికులు రమావత్ జ్యోతి, రమావత్ పాండు, సైదానాయక్‌లు బుధవారం మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులు చేస్తున్న ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా మజ్జిగ,మంచినీరు పంపిణీ చేసినట్లు తెలిపారు.మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగ, మంచినీరు, అల్పాహారం పంపిణీ చేసేందుకు మానవత్వంతో ముందుకు రావాలని వారు కోరారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని శ్రీ కాశి విశ్వేర సహిత శ్రీ గోవిందా మాంబ సమేత శ్రీ మద్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో స్వస్థ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి బుధవారం శ్రీ మధ్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332 వ ఆరాధన మహోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి వారు జీవ సమాధిలోకి వెళ్లిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పూజా కార్యక్రమం వైభవంగా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, ముత్యాల కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, ఓంకార్, జనార్ధన్, బంగారపు శ్రీనివాస్, ముత్యాల సునీత, సంధ్య, గోవిందమ్మ, సుజాత, మంగమ్మ, దేవాలయ కమిటీ వారు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు.

# రోళ్లవారిగూడెంలో మురికి కూపంగా మారిన మంచినీటి బావి

## – గ్రామంలో తీవ్రంగా నెలకొన్న మంచినీటి ఎద్దడి

## – సమస్య పట్టని గ్రామపంచాయతీ కార్యదర్శి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వేసవికాలంలో గ్రామాలు, తండాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంటుంది. మంచినీటి సమస్య రాకుండా ముందస్తుగానే బావులు,బోర్లను బాగు చేయించి అందుబాటులో ఉంచుకుంటారు. అయితే మండలంలోని రోళ్లవారిగూడెంలో మంచినీటి బావిలో చెత్తాచెదారం పడి కుళ్లి దుర్వాసన వస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలందరి దాహార్తిని తీర్చే ఏకైక మంచినీటి బావిలో చెత్తాచెదారం పడి ఉంటే బాగు చేయకపోవడం బాధాకరమని పలువురు గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణః చెత్తా చెదారంతో నిండి ఉన్న మంచినీటి బావిని త్వరలో శుభ్రం చేయిస్తానని అన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః తెల్లదొరలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యం ప్రజల జీవన స్థితిగతులను చూసి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విప్లవం మొదలు పెట్టారని, అమాయకులైన మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్యపరచి తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రగిలించి వారి గుండెల్లో నిద్రపోయాడని, తెలుగు రాష్ట్రాల్లో విప్లవ శంఖం పూరించిన తొలి తొలుగు వీరుడు సీతారామరాజు అని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయయకులు కొమ్రరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్,సిఐటియూ మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి, కార్మిక నాయకులు అనగంటి మీనయ్య, ఎర్రమళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులదే

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్రజెండాకు పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారంమండలంలోని వెలిదండ, రంగాపురం గ్రామాల సిపిఐ శాఖ మహాసభ జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా హజరై ఆయన మాట్లాడతూ పెట్టుబడిదారి విధానం పతనం ఖాయమని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు,అధికారంలో ఉన్న పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వలన మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా,ఉద్యోగ నియమాకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలో వచ్చిన సంవత్సరం దాటిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వె ంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని చాలా మంది రైతుల రుణాలు మాఫీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రెండు లక్షల రుణం తీసుకున్న వారివి కూడా ఇచ్చి మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి పార్టీ దిమ్మెలపై ఎర్రజెండాలను ఎగురవేశారు. మహాసభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోటు పూర్ణచంద్రరావు, కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, మామిడి శ్రీనివాస్, ప్రధాని సైదులు, కట్ట అశోక్, సుందరయ్య, పోటు కృష్ణబాబు,రాజా, సాత్వీక్ పాల్గొన్నారు.

# మిల్లుల వద్ద అన్‌లోడింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పిపిసి సెంటర్ల నుండి మిల్లులకు వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని స్థానిక సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ రైస్ మిల్లర్స్‌ను కోరారు. బుధవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం నందు రైస్‌మిల్లర్స్‌తో సబ్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ అమిత్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్స్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డిసి ఎస్‌వో వెంకటేష్, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌పై హర్షం

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః ఆపరేషన్ సింధూర్ పట్ల బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాంలో గత నెలలో భారతీయులపై కాల్పులు జరిపి 27 మంది భారతీయులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్ ఉగ్రవాదులను అంతం చేయాలని భారతదేశం మొత్తం ముక్తకంఠంతో కోరుకుంటు ందన్నారు. భారతదేశ పౌరులందరూ పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి భారత దేశం జోలికి వస్తే అంతం చేస్తాం అనే విధంగా భారతదేశ ప్రజలందరూ ముందుకు సాగిన సందర్భంలో నేడు జరిగిన ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రముఖలను మట్టు పెట్టినందుకు భారత సైన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జగదీష్, గోపి,రమేష్, రవి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీఓ కృష్ణారెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని రాఘవాపురం,రుద్రవెల్లి,వెంకర్యాల గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆర్డీఓ కృష్ణారెడ్డి తహసీల్దా భగత్‌తో కలిసి తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జాప్యం చేయకుండా నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని,తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని,అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అకాల వర్షాల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు తరలింపు ఆలస్యంపై రైతుల ధర్నా



తిరుమలగిరి మేజర్ న్యూస్ : కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల కొనుగోలు ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళనకు దిగారు. తిరుమలగిరి మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్ ఐకెపి సెంటర్ వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వడ్ల కొనుగోలు ఆలస్యం అవుతుందని సమయానికి లారీలు రాక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తూకంలో తేడాలు వస్తున్నాయనే పలువురు రైతులు ఆరోపించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి స్థానిక తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వర్లు చేరుకోని మిల్లర్లకు వెంటనే ఫోన్ చేసి వెంటనే లారీలలో ఉన్న ధాన్యంలో దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత లేకుండా చూడాలని అన్నారు. తూకంలో తేడాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ జాన్ మహ్మద్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యల పై పోలీసుల స్పెషల్ డ్రైవ్

## ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

తిరుమలగిరి మేజర్ న్యూస్ః తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్డుపై ఉన్న పలు కూరగాయల బండ్లు, పండ్ల బండ్లు, టిఫిన్ సెంటర్ బండ్లు, కొబ్బరి బొండాలు లాంటి వాటిని తొలగించారు. అంతేకాకుండా షాప్ యజమానులకు ఫుట్‌పాత్‌లను, రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రఘువీర్‌రెడ్డి, తహసీల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ చైర్మెన్ యాదగిరి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తిరుమలగిరి మేజర్ న్యూస్ : తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 9 మండలాలకు చెందిన 3,936,000 రూపాయల విలువ గల 94 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, జుమ్మిలాల్, వీరేష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరికి ఆర్థిక సహాయం అందించిన పోలిశెట్టి అనిల్ కుమార్






భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆటో డ్రైవర్ కూతురికి ఆర్థిక సహాయం అందించిన పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్. భువనగిరి పట్టణంలోని సంజీవనగర్ కు నిరుపేద ఆటో డ్రైవర్ కొంగల రాజు ఆటో డ్రైవర్‌గా తన జీవితం కొనసాగిస్తూ, తన కూతురు ఉన్నత చదువుల కోసం కొంగల మహేశ్వరిని ఎమ్మెస్సీ కోసం పాండిచ్చేరి రాష్ట్రంలో చదివిస్తున్న సందర్భంగా, విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్, మాజీ గ్రంథాలయ డైరెక్టర్, సామాజికవేత్త, పోలిశెట్టి అనిల్ కుమార్ ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ విద్యార్థికి తన ఆర్థిక సాయం ఉంటుందని తెలిపారు.

# అరూరి వీరయ్య మృతి సిపిఐఎం పార్టీకి తీరని లోటు

## శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు





చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు మాజీ సర్పంచ్ అరూరి వీరయ్య (72) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం నాడు వీరయ్య మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా రెండు పర్యాయాలు, సింగిల్ విండో చైర్మన్‌గా, ఉప సర్పంచ్‌గా, సిపిఎం రామన్నపేట డివిజన్ కమిటీ సభ్యులుగా పని చేసి ప్రజల్లో గుర్తింపు పొందారని అన్నారు. వీరయ్యకు బార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు మేక అశోక రెడ్డి,జెల్లల పెంటయ్య, చిట్యాల మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహా, పంది నరేష్, శంభయ్య, వెంకట్రామయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్ సిపి సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వలిగొండ, మేజర్‌న్యూస్ : గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవలే మరణించిన ఎఫ్ఎస్‌సిపి సభ్యుడు, మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి కుటుంబాన్ని ఎఫ్ఎస్‌సిపి సంఘం సభ్యులు బుధవారం పరామర్శించి అనంతరం వారి కూతురు కొంతం హర్షిత పేరున ఎఫ్ఎస్‌సిపి సంఘము తరుపున 87000/- రూపాయలను ఫిక్సడ్ డిపాజిట్ చేసిన కాగితాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందచేశారు భవిష్యత్‌లో వారి కుటుంబానికి అన్ని విదాల సహాయ సహకారాలను అందిస్తామని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సిపి అధ్యక్షులు కొండూరు బాలరాజు, గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర, యానాల సత్యనారాయణ రెడ్డి, కూర శ్రీనివాస్, బోళ్ల నాగరాజు, వెల్లంకి మురళి, కీర్తి రమేష్, పోలేపాక భిక్షపతి, పబ్బు స్వామి మొదలగువారు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న

# ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతే, మేజర్‌న్యూస్ : మే డే స్ఫూర్తితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వారోత్సవాలలో భాగంగా బురకచర్ల గ్రామంలో మే డే సందర్భంగా సిపిఎం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎలాంటి ఉపయోగం చేసే పని ఒక్కటి చేయలేదన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. అనేక సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మొత్తం నిర్వీర్యం చేస్తూ కార్మికులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందన్నారు. రైతాంగానికి, కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతూ వారి హక్కులను కాలరాస్తుందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ రోజురోజుకు బడ్జెట్ తగ్గిస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలు ప్రతిరోజు రెండు పూటలా హాజరు వేయాలని నిబంధన పెట్టడం సరికాదన్నారు. ఉపాధి కూలీలను ఆదుకునేందుకు ప్రతికూలికి 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 ఇవ్వాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, రెడ్డి మల్ల ఇందిర,సిపిఎం సీనియర్ నాయకులు కొండా రాములు, సిపిఎం గ్రామ కార్యదర్శి కొండ భాస్కర్, డివైఎఫ్ఐ మండల నాయకులు చెరుకు శ్రీను, సిపిఎం సీనియర్ నాయకులు అచ్చాలు, పల్ల మరియమ్మ, సామ్రాజ్యం, ఇందిరా, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలను నిరశిస్తూ మే 20వ తేదీ జరిపే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాలలో బుధవారం నాడు స్థానిక మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాస్, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతుకు ఆయా సంఘాల ప్రతినిధులతో కలిసి సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నేటి పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాలకు అతీతంగా జరిగే సార్వత్రిక సమ్మె ను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు)జడల నర్సింహా, బాకీ అండాలు,జిట్ట నరేష్,దుర్గేష్, కిషన్, లింగస్వామి, శేఖర్, ముత్తయ్య, పద్మ, ధనలక్ష్మి, శోభ, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏళ్ల మారయ్య, తిరుపతి, కల్లూరి నారాయణ రెడ్డి, నర్సింహా పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

## - చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ

## - లారీల కొరత లేకుండా చూడాలి

## - ధాన్యానికి లారీల కొరత ఉంటే కఠిన చర్యలు ఉంటాయి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలనీ చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ కొనుగోలు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బుదవారం మండల కేంద్రంలోనీ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యానికి లారీల కొరత లేకుండా చూడాలనీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సమయానికి లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించి సహకరించాలన్నారు. ఇప్పటికీ చాలా కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరతతో ధాన్యం నిల్వలు ఉన్నాయన్నారు.లారీల యజమానులు లారీల కొరత లేకుండా చూడాలనీ కోరారు.ధాన్యానికి లారీల కొరత ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని మిల్లు యజమానులు బయటి దాన్యం లారీలను దిగుమతి చేసుకుంటూన్నారని మా దృష్టికి వచ్చిందన్నారు. మండల కేంద్రం లారీలను దిగుమతి చేసుకోకపోవడం వలన లారీలు సకాలంలో కొనుగోలు కేంద్రాలకు వెళ్లడం లేదని, వెంటనే మిల్లు యజమానులు బయట లారీలు దిగుమతి చేసుకోకుండా మండల కేంద్రానికి సంబంధించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. మిల్లు యజమానులు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకొని కొనుగోలు సిబ్బందికి సహకరించాలని కోరారు. దిగుమతి అయిన ధాన్యానికి కొనుగోలు సిబ్బంది ట్యాబ్ ఎంట్రీ చేసి పూర్తి చేసి రైతులకు సకాలంలో అమౌంట్ వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, హైమద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్, గంగోరి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గోపగోని పాపయ్యలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా అమ్మవారికి నవ కలుశా అభిషేకాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాను సారంగా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రకారం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన పూజారి శ్రీ నరేంద్ర శర్మ, జూనియర్ పూజారి తివారి గార్ల ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమార్చన, ఒడిబియ్యము, మంగళహారతులు, స్థానిక వాసవి వనితల ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా జరిగినది. ప్రోగ్రాంలో హాజరైన వాసవి వనితలకు అమ్మవారి వాయనము, తాంబూలం, అమ్మవారికి సమర్పించిన చీరల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్ ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్ రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్ జోన్ చైర్మన్ పోకల సోమన్న, ఉపాధ్యక్షుడు పద్మాల ప్రభాకర్ మాజీ జోన్ చైర్మన్ చీకటిమల్ల రాములు గురు స్వామి మరియు సభ్యులు ఆవారు నాగేందర్ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు.



**చింతపల్లి :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని చింతపల్లి మండల



మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ కొండూరు. శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని స్థానిక రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మాల్ పట్టణ అధ్యక్షుడు వాస. లక్ష్మీ శ్రీనివాస్ గుప్తా దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ సభ్యులు, వాసవి వనిత క్లబ్ సభ్యులు, కిరాణా అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా వాసవి జయంతి సందర్భంగా మహిళలు కుంకుమార్చన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాస. శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పురోహితులు మోక్కిరాల శ్రీకాంత్ శర్మ, పాండియన్ పంతులు, పురోహితులు భాస్కర్ ఉన్నారు. వాసవి జయంతి సందర్భంగా తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

**కోదాడ :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై



ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డిలు అన్నారు. బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు రంగ, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మూడవ మండల మహాసభ

కోదాడ, మేజర్‌న్యూస్ : అనంతగిరి మండల సిపిఐ మూడవ మహాసభలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి దేగ వీరయ్య, బాణాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, అనంతగిరి మండలం అనంతగిరి శాంతి నగర్ బొజ్జగూడెం తండా లక్కారం మొగలాయి కోట గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 15 మందితో నూతన కౌన్సిల్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శాంతినగర్ శాఖ కార్యదర్శి వీరబాబు, నూకల శ్రీను వాక పుల్లారెడ్డి బానోత్ కోటేశ్వరరావు నీరసాని రవి తదితరులు పాల్గొన్నారు.



# యువత ఎన్ఎస్ హార్డికర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

## – మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యువత భవిష్యత్తు తరాల కోసం శివ తల్ వ్యవస్థాపకుడు స్వతంత్ర సమరయోధుడు ఎన్ఎస్ హార్డికర్ జయంతి పురస్కరించుకొని, ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ బుధవారం ఎన్.ఎస్ హార్డికర్ జయంతిని పురస్కరించుకుని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత లౌకిక వాదానికి పునరంకిత మౌదాం అని ఉన్నారు. స్వతంత్ర సమరయోధులు సేవాదళ్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ నారాయణ సుబ్బారావు ఎన్ఎస్ ఆర్థికర్ 136వ జయంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ హార్డికర్ చరిత్రని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి అడికర్ 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సభలో సేవాదళాలని ఒక బోర్డుగా ఏర్పాటు చేసి 1924 జనవరి 1న సేవాదళాన్ని హిందుస్థాన్ సేవాదళ్లాగా స్థాపించడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యాలయం కర్ణాటకలోని ధార్వాడలో ప్రధాన కార్యాలయం ఉండేది ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పర్యవేక్షణలో పనిచేసేది క్రమేనా 1929 ఆల్ ఇండియా వాలంటరీ బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి బోర్డుకు అధ్యక్షులుగా సుభాష్ చంద్రబోస్ జనరల్ సెక్రెటరీగా ఎన్ఎస్ఆర్డికర్ బోర్డు మెంబర్లుగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ అన్సారియు రమణ రావు శివప్రసాద్ గుప్తా మొదలగు వారు పని చేశారు. తద్ధాంతరం స్వాతంత్ర సమరంలో సేవాదళ్ క్రియాశీలంగా డాక్టర్ నారాయణ సుబ్బారావు కర్ర సాము కత్తి సాము శారీరకంగా దృఢంగా తయారు చేయడం బలంగా ఉండడానికి అనేక అనేక వ్యాయామములు నేర్పించి బ్రిటిష్ నీ ఎదుర్కొనటంకు తరిమికొట్టంకు క్రియాశీలంగా సేవాదళాన్ని భారత దేశంలో ముందుకు తీసుకుపోవడాన్ని గుర్తు చేశారు. మాజీ ప్రధానిపండిత్ జవహర్లాల్ నెహ్రూ గారు ఎన్ఎస్ఆర్డీకర్ గుజరాత్ రాష్ట్రం నందు అలహాబాద్ క్యాంపు నందు శిక్షణ తీసుకున్నాడు అనేక కార్యక్రమంలో క్రియాశీలంగా క్యాంపులు ఏర్పాటు చేసి పార్టీ విధి విధానాలు క్రమశిక్షణ కార్యక్రమాలను దృఢంగా తయారు చేయడంలో ఎన్ ఎస్ ఆర్ డి చాటిలేరని వారి గుర్తింపుని అప్పటి ప్రధానమంత్రి విపి సింగ్ 1989లో డిసెంబర్ 2న ఎస్13 టికెట్ పోస్టల్ ప్రకటించడం జరిగింది. కావున రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నుముక లాంటిది పార్టీని క్రమశిక్షణ రహితంగా భజతహితంగా కార్యక్రమాలని ముందుకు తీసుకోవడంలో క్రియాశీలంగా పార్టీకి పని చేయాలని రాబోయే రోజుల్లో జిల్లా నందు గ్రామ స్థాయి వరకు సేవాదళ్లను విస్తరించాలని అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువేసే విధానంలో ప్రతి ఇంటి కూడా రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ విధివిధానాలని ప్రజలకు తెలియజేయుటలో ముందుండాలని అన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే వరకు విశ్రాంతి చెందుద్దని అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ ఎన్ఎస్ హాడీకర్ సేవాదళ్ చేసిన సేవలు మరుపురానివని ఆయన అడుగుజాడలో మేము పని చేయడానికి సన్నాసిద్ధులమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరు నరసింహ, మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, ఎండి కౌసర్, డిసిసి జనరల్ సెక్రెటరీ యం డి మదర్, హీరేకారి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, మరుకుల శ్రీనివాస్, టౌన్ సేవాదళ్ అధ్యక్షులు ప్రకాష్ డాకురి, కాంగ్రెస్ నాయకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు ఎనగాండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చడం కోసం శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి దేవులపల్లి సుబ్రహ్మణ్యం, త్రివిక్రమరావు, ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్, నందయ్య, ఆకుల గిరిబాబు, దూగుంట్ల భిక్షపతి, వంకాయల రామలింగయ్య, ఆశీకుమార్ పాల్గొన్నారు.

సూర్య



# భూ భారతి చట్టంలో సాదా బైనమా, పిఓటి వంటి సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంలో సాదా బైనమా, పిఓటి వంటి సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్రప్రభుత్వం పైలెట్ మండలం నకిరేకల్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల భూ భారతి చట్టం పై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో అవగాహన సదస్సులను నిర్వహించిన విషయం తెలిసిందే. భూముల సమస్యలపై గతంలో నిర్వహించిన 4 పైలెట్ మండలాలు మినహాయించి ప్రస్తుతం 28 జిల్లాలలో ఒక పైలెట్ మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ నెల 5 నుండి తిరిగి జిల్లాకు ఒక పైలట్ మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నది. నల్గొండ జిల్లాకు సంబంధించి నకిరేకల్ మండలాన్ని పైలట్ మండలంగా తీసుకోగా, ఈ నెల 5 నుండి ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతున్నది. బుధవారం నకిరేకల్ మండలం చందనపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా మండల తహసిల్దార్ జమీర్ మాట్లాడుతూ గ్రామంలో అప్పటివరకు 46 దరఖాస్తులు వచ్చాయని చెప్పగా, ఎలాంటి కేసులు వచ్చాయని జిల్లా కలెక్టర్ అడిగారు. పిఓటి, సాదా బైనామకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అసైన్మెంట్ భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని, అయితే అసైన్మెంట్ భూములను అమ్మడం కొనడం చేయకూడదని, 2017కు ముందు ఏదైనా లావాదేవీలు జరిగినట్లయితే అలాంటి వాటికి దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలించడం జరుగుతుందని, రైతు తప్పనిసరిగా మొఖా మీద ఉండి సరైన ఆధారాలు ఉండాలని తెలిపారు. 2017 తర్వాత ఏవైనా లావాదేవీలు జరిగినట్లు ఉంటే అలాంటి వాటిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయదని స్పష్టం చేశారు. సాదా బైనమాకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు ఉండడంవల్ల అలాంటి వాటిని పరిష్కరించేందుకు సమయం పడుతుందని చెప్పారు. ఇలాంటి వాటికి కూడా భూభారతిలో పరిష్కరించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని, ఆర్డీవో కార్యాలయంలో వీటిని రెగ్యులరైజ్ చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామంలో 75 సర్వే నెంబర్లో ఆదనపు భూమి విషయాన్ని, గతంలో అసైన్మెంట్ ఇచ్చిన భూములు ఇతరుల పేర్లపై ఉన్న విషయాలను గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను ఆధారాలతో సహా పరిశీలించిన తర్వాత సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వేయర్ల కొరత కారణంగా భూములకు సంబంధించి సర్వే విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ప్రభుత్వం లైసెన్స్ సర్వేలను ఇస్తున్నందున సర్వే సమస్యలు తీరిపోతాయని కలెక్టర్ తెలిపారు. నకిరేకల్ మండలాన్ని పైలట్ కింద తీసుకొని భూ భారతిలో సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతున్నదని, అందువల్ల సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె రైతులతో కోరారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు.

# కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు పొందిన దర్గాయి హరిప్రసాద్



భువనగిరి, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యల పై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు భువనగిరి పట్టణానికి చెందిన దర్గా హరి ప్రసాద్‌కు బుధవారం హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, నాయకులు పడిగెల ప్రదీప్, దాసరి మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన హంగులతో మునుగోడు డిసిసిబి బ్యాంకు

- నల్గొండ రోడ్‌లో సేవలు అందించనున్న డిసిసిబి బ్యాంకు
- అత్యాధునిక సౌకర్యాలతో వినియోగదారులను ఆకట్టుకోనున్న బ్యాంక్
- ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి : మేనేజర్ కే.దీప్తి




మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంకు ( డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు) నూతన హంగులతో ముస్తాబైంది. ప్రస్తుతం ఉన్న చౌటుప్పల్ రోడ్డులోని బ్రాంచ్, నల్గొండ రోడ్ లోని పోలీస్ స్టేషన్ కు ఎదురుగా మార్చబడింది అని మేనేజర్ కె.దీప్తి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖాతాదారులు గమనించాలని కోరారు. తమ సేవలను ఆధునీకరించడానికి పలు కొత్త సదుపాయాలు, సాంకేతికతలు బ్యాంకు ప్రవేశపెట్టింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసిసిబి బ్యాంకు ఖాతదారులకు డిజిటల్ సేవలు, ఆర్‌టిజిఎస్, నెఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చింది అన్నారు.గ్రామీణ ప్రజలకు డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సులభతరం చేయడానికి అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి అన్నారు. మొబైల్ ఏటిఎం వాహనాలు ద్వారా రైతులకు క్రాప్ లోన్, పర్సనల్ లోన్లు, ఎడ్యుకేషన్ లోన్ లు ప్రచారం చేస్తుందన్నారు. త్వరలో డిసిసిబి మొబైల్ ఏటిఎం వాహనాలను ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంతాల్లో నగదు ఉపసంహరణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. విద్యా రుణాలు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించదలచుకున్న విద్యార్థులకు విద్యా రుణాలను డిసిసిబి బ్యాంకు అందిస్తోందినీ తెలిపారు. బంగారు రుణాలు (గోల్డ్ లోన్) తక్షణ అవసరాల కోసం బంగారు రుణాలను అందిస్తోందన్నారు. ఇది వ్యక్తిగత లేదా వ్యాపార అవసరాలకు ఉపయుక్తంగా ఉంటుందనీ తెలిపారు.త్వరలో ఖాతాదారులకు సురక్షిత లాకర్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

**ప్రతి ఖాతాదారుడు వినియోగించుకోవాలీ : మేనేజర్ కె.దీప్తి**




నల్గొండ రోడ్‌లో సేవలు అందించనున్న డిసిసిబి బ్యాంకు అత్యాధునిక సౌకర్యాలతో వినియోగదారులను ఆకట్టుకోనున్నట్లు ఖాతదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ మేనేజర్ కే.దీప్తి తెలి పారు. ప్రతి ఖాతాదారుడు బ్యాంక్‌ను సద్వినియోగం చేసుకోవాలను కోరారు. త్వరలో డిసిసిబి చైర్మన్‌తో పాటు మంత్రివర్యులు, ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసున్నట్లు ఆమె తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 322వ ఆరాధనోత్సవాలు



చింతపల్లి, మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 322వ ఆరాధనోత్సవాలు మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించారు. బాణాల రంగాచారి, మల్లోజు ఆచారి, అశోక్, నారాయణ చారి, విశ్వబ్రాహ్మణులు, మాల్ వెంకటేశ్వర్ నగర్ పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.